

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 1 సెప్టెంబర్ 2024

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాసిల్దార్ కార్యాలయలను...
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి.
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.
- ధరణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశం.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టర్ క్రాంతి వల్లూరు కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తాసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోజులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులు ప్రైవేట్ ఆసుపత్రిలకు వెళ్లకుండా చూడాలని, ప్రభుత్వాసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నందున ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

వివరాలు 2లో

### రానున్న 72 గంటలలో...
# భారీ వర్ష సూచన

: ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- మెడికల్ అధికారులతో, ఎంపీడీవోలతో అత్యవసర టెలీ కాన్ఫరెన్స్ నిర్వహణ.
- సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న కారణంగా ప్రజలందరూ పరిసరాల, వ్యక్తిగత, శారీరక పరిశుభ్రతపై దృష్టి సారించాలి
- దోమల నివారణకు ప్రతిరోజు శానిటేషన్, ఫాగింగ్ తప్పకుండా చేపట్టాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి నీటిని నిల్వ ఉంచకూడదు మందుల కొరత రానీయొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : శనివారం స్థానిక కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని, కోల్చారం మండలకేంద్రంలో లోని పరిసరాలను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగుల తో మాట్లాడారు మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రానున్న 72 గంటలలో భారీ వర్షం ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు.అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.
గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా,చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు.ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.

వివరాలు 2లో

### తరగతి గదులలోనే...
# భారతదేశ భవిష్యత్తు

- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.
- పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.
- ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించిన ఎస్‌సి ,ఎస్ టి చైర్మన్ బి. వెంకటయ్య



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ భారత మాజీ రాష్ట్రపతి గౌరవనీయులు డాక్టర్ అబ్దుల్ కలామ్ గారు చెప్పినట్లు భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలోనే ఉందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం పటాన్ చెరు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎస్ సి ,ఎస్ టి చైర్మన్ బి. వెంకటయ్య సందర్శించారు . ఈ సందర్భంగా పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,స్టోర్ రూమ్, భోజనశాలను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బంది కి సూచించారు. వంటగది స్టోర్ రూమ్ భోజనశాల పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించాలన్నారు.ఈ సందర్భంగా ఎస్ సి ,ఎస్ టి చైర్మన్ బి. వెంకటయ్య విద్యార్థులతో మాట్లాడారు. సీఎం గారి ఆదేశాల మేరకు జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ లను పరిశీలించి గురుకులాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వ ముఖ్య నివేదిక సమర్పించాలని ఆదేశాలు ఉన్నందున పాఠశాలలో సందర్శించినట్టు తెలిపారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను గౌరవ సీఎం గారి దృష్టికి, మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

వివరాలు 2లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాసిల్దార్ కార్యాలయలను...

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**మొదటి పేజీ తరువాయి**

మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులైన డెంగు మలేరియా డయేరియా లాంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయం ను పరిశీలించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ధరణి ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని,క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన ఎంక్వయిరీ చేసి ఉన్నతాధికారుల కు నివేదికలు సమర్పించాలని తహసిల్దారును ఆదేశించారు. గ్రామాలలో చెరువులు కుంటలు శిఖం భూములలో ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలని వాటిపై నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీఓ మహేందర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మల్లయ్య, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రానున్న 72 గంటలలో...

# భారీ వర్ష సూచన



**మొదటి పేజీ తరువాయి**

వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు.అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం భువన్ సర్వే ఇంటి పనులు ఆధారంగానే పెరిగాయి

- మున్సిపల్ సాధారణ సమావేశంలో పనులు
- తగ్గించాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది
- మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో గత బిఆర్ఎస్ పాలకులు చేసిన అసత్య ప్రచారాలకు వివరణ ఇస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ భువన్ సర్వే ద్వారా పెరిగిన పన్నులు కేవలం 2021 బిఆర్ఎస్ ప్రభుత్వం భువన్ సర్వే నిర్వహించి ఇంటి పన్నులను అడ్డగోలుగా పెంచారని పెరిగిన ఇంటి పన్నులకు కర్త కర్మ క్రియ. గత పాలకులని. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడ్డ నూతన పాలకవర్గం పెరిగిన పన్నులను తగ్గించాలని ఎప్పటినుండో ప్రయత్నం చేస్తుందని. ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రచారం చేస్తూ ప్రస్తుత పాలకవర్గంపై బురదజల్లే ప్రయత్నం చేయడం బాధాకరమని. దీనికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని. మేము మున్మాటికి ప్రజల పక్షాన ఉంటామని దానికి నిదర్శనంగా 24/08/2024. జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో పన్నులను తగ్గించాలని పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఇంకా ప్రజలకు ఎవరికైనా సందేహాలున్నచో మరియు వారి ఇంటి కొలతలలో ఏదైనా హెచ్చుతగ్గులు ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేయడం జరిగింది కౌంటర్ ద్వారా ప్రజలు తమ తమ సమస్యలను లిఖితపూర్వకంగా అప్లికేషన్ ఇచ్చినచో వాటిని సరి చేస్తామని. హామీ ఇవ్వడం జరిగింది. మాది ముమ్మాటికి ప్రజా శ్రేయస్సు కోరే ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వమని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలియజేయడం జరిగింది.

# షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో సొమ్మన్న జాతర ఊరేగింపు రథం కొరకు యాదవ సంఘం,ఆలయ కమిటీ షెడ్ నిర్మించడానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వారితో అధ్యక్షులు రాగం రమేష్ యాదవ్,బైకన్ సాయిలు యాదవ్,బైకన్ నవీన్ యాదవ్,పెద్దగొల్ల నర్సింహా యాదవ్,ఐలాపూర్ ఐలేష్,ఎల్పర్తి మల్లేష్,చాకలి నర్సింహా,సోమేశ్ యాదవ్,రమేష్ యాదవ్,రాంచందర్ యాదవ్,దేవేందర్ యాదవ్,కుమార్ యాదవ్,సంతోష్ యాదవ్,సోమయ్య యాదవ్,లక్ష్మి నారాయణ యాదవ్,రూపేష్ యాదవ్,సాయి కిరణ్ యాదవ్ తదితరులు.

## తరగతి గదులలోనే...

# భారతదేశ భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి**



విద్యార్థులు పోటీ పరీక్షలకు అనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.గురుకుల పాఠశాల విద్యార్థుల పొల్యూషన్ వల్ల అవస్థలు పడుతున్నరన్న విషయాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తో మాట్లాడి చర్యలు తీసుకుంటామనిపేర్కొన్నారు. ఎన్ఆర్జీఎస్ కింద భాగంగా గురుకులంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని పండించారు ఎంపీడీవోకు ఫోన్లో ఆదేశించారు ఈ సందర్భంగా పాఠశాలల్లో రెజ్లింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు ఇప్పటివరకు 11 సార్లు రెజ్లింగ్ స్టేట్ ఛాంపియన్షిప్ రెండుసార్లు నేషనల్ మెడల్స్ పొందినట్లు పాఠశాల రెజ్లింగ్ కోచ్ ప్రియాంక ఎస్ సి ,ఎస్ టి చైర్మన్ కి తెలిపారు. పాఠశాలలో అండర్ 14 నుండి 17 సంవత్సరాలు వయసుగల విద్యార్థులు ఉన్నారని వారికి లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు విద్యార్థి మానసి కోలాసానికి దోహదం చేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు అన్ని రకాలుగా తీర్చిదిద్దడానికి గురుకుల పాఠశాలల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ లక్ష్మీనారాయణ రేణిగుంట ప్రవీణ్ నీలాదేవి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ రంగారావు , కళాశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి , డివిఎంఎస్ సభ్యులు, అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హలో సగర... ఛలో హైదరాబాద్

- సగర రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి.
- సగర సంఘం జిల్లా అధ్యక్షుడు సందిల సాయిలు సగర



రామాయంపేట మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 4 న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యకులు ఉప్పరి శేఖర్ సగర నేతృత్వలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో చేపట్టనున్న సగర రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని సగర సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు సగర కోరారు. శనివారం నాడు రామాయంపేట సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీ చిత్తారమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సగరులు రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంగా చేపట్టనున్న ఈ సదస్సుకు జిల్లాలోని సగరులు వార్డు మెంబర్ స్థాయి నుండి సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఇతర పదవులు చేపట్టిన మరియు గతంలో పదవులు చేపట్టిన మాజీ ప్రజాప్రతినిధులు సదస్సులో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సాగర జిల్లా కోశాధికారి ధ్యాప బాలకిషన్ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వర్కు దత్తు రాష్ట్ర నాయకులు రవీందర్ వగ్గు శ్రీకాంత్ రామారావు పోచయ్య ఉప్పరి సాయిలు రామాయంపేట సాగర సంగం నాయకులు దోమకొండ చిన్న సిద్ధరాములు రామారావు యాదగిరి మార్కు భూమయ్య సిద్ధ రాములు నర్సింలు యాదగిరి సాయిబాబా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తిస్తుంది



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకంలో భాగంగా నిజాంపేట మండల వ్యాప్తంగా 272 మంది రేషన్ కార్డు లేక అర్హత కలిగిన రైతుల లిస్ట్ తమకు వచ్చాయని వారి దరఖాస్తులను మాత్రమే పరిశీలించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సోమాలింగా రెడ్డి అన్నారు. ఈ మేరకు రైతు వేదికలలో రుణమాఫీ అర్హత లిస్ట్ లో ఉన్న రైతుల దరఖాస్తులు పరిశీలించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన అంగన్వాడి టీచర్లకు సన్మానం



రామయంపేట మేజర్ న్యూస్ :నిజాంపేట మండల కేంద్రంలోని వంజరి సంఘంలో శనివారం పదవి విరమణ పొందుతున్న సుగుణమ్మ, సీతారామలక్ష్మి,లక్ష్మీబాయి,లను ఐసిడియస్ సూపర్వైజర్ లక్ష్మి,అంగన్వాడీ టీచర్ ల ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న సుగుణమ్మను పూర్వ విద్యార్థులు గ్రామస్తులు ఆమె కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి మంచి విద్యను అందించిన అంగన్వాడీ టీచర్లు పదవి విరమణ పొందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,పంజా మహేందర్,తమ్మలి రమేష్,వై వెంకటేశం,పంచాంగం రమణ, శివప్రసాద్,సామల మహేష్, తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి,ధనుంజయ,శ్రీనివాస్ గౌడ్,వెంకట్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల గుడిసెలకు టార్పలిన్ అందించిన ఎమ్మెల్యే



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని ఖాసీంపూర్ తాండ గ్రామంలో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గుడిసెలో నివసిస్తున్న లౌడ్యాశ్రీను,ధరావత్ గోపియా, పంతుల్య రమేష్,ల కుటుంబాలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు రామచంద్రనాయక్ చేతుల మీదుగా గుడిసెలు నివసిస్తున్న వారి కుటుంబాలకు టార్పాలిన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ విట్టల్, గుగులోత్ విట్టల్, గోపాల్,సేవ,మోహన్, నరేందర్ మైపాల్, రాజేందర్,గోపియా,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో శనివారం స్థానిక ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ గంగాధర్ గౌడ్,ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ గంగధర్ గౌడ్,మాట్లాడుతూ గ్రామాలలో కుల వివక్ష చూపినట్లయితే మా దృష్టికి తీసుకురావాలన్నారు. హెూటల్ ల లో రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. గ్రామంలో కులాలకు అతీతంగా అందరూ అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండాలన్నారు. అలాగే ఆన్ లైన్ బెట్టింగ్ ల ద్వారా యువత చెడు దారిన పడుతున్నారని. పిల్లలను సెల్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి ప్రేమ లత,గ్రామస్తులు బైండ్ల నందు,రాజేందర్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో వార్డులోని రోడ్డుకు మరమ్మత్తులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గుంతల మయంగా మారిన రోడ్లను స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి సొంత నిధులతో బాగు చేయించారు. శనివారం జెసిబి సహాయంతో గుంతలు పడ్డ చోట్ల మట్టితో పూడ్చివేత పనులు చేపట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాగా కౌన్సిలర్ చొరవతో రోడ్లు బాగు చేయడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న ఏఈఓకు ఘన సన్మానం



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్దకోడూరు,చంద్లాపూర్,రామంచ గ్రామాల్లో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా పని చేసిన ప్రవీణ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం పెద్దకోడూర్ మాజీ వార్డు సభ్యుడు బట్టు శ్రీహరి యాదవ్ గ్రామ రైతులు,నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా వచ్చిన ఏఈఓ చిట్కుల స్వాతిని రైతులు స్వాగతించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సామల మధు, సిద్దిపేట జిల్లా బిజెపి మోర్చా అధ్యక్షులు కంపి శంకర్ బాబు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కోలు రవి, కాంగ్రెస్ నాయకులు సామల సంతోష్,రైతులు పాల్గొన్నారు.

# కంది మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్.

**కాశీపూర్ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ తనిఖీ.**
**రైతుల రుణమాఫీ ఖాతాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ కంది మండలంలో శనివారం జిల్లా కలెక్ట క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక పర్యటన చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తనిఖీలు నిర్వహించారు. ఉదయం కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తాసిల్దార్ కార్యాలయం ను, కాశీపూర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను , ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను, ఇంద్రకరణ్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు లో రైతుల రుణమాఫీ ఖాతాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని, మెరుగైన విద్య అందించాలని ప్రిన్సిపల్ కు ఆదేశించారు. కాశీపూర్ కుక్కల బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబిసి) పరిశీలించారు. జిల్లాలో కుక్కల సంఖ్యను తగ్గించడానికి అవసరమైన చర్యలు లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్టెరిలైజేషన్ చేసిన కుక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుర్తించిన కుక్కలను ఏబీసీ సెంటర్కు తరలించి కుక్కలకు బర్త్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఇప్పుడు వరకు 11 0 5 కుక్క లకు స్టెరిలైజేషన్ చేసినట్టు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని వసంతకుమారి, జిల్లా కలెక్టర్ కి వివరించారు. అనంతరం ఇంద్రకరణ్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ను సందర్శించారు. ఋణమాఫీ డబ్బులను రైతుల సేవింగ్ ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. రైతుల ఋణాలు రెన్యువల్ చేసి కొత్త ఋణాలు మంజూ చేయాలన్నారు. ఋణమాఫీ, రుణాల రెన్యువల్ ప్రక్రియలను పరిశీలించారు. ఋణమాఫీలు లబ్ధి పొందిన రైతుల వివరాలను బ్యాంకు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# సాంకేతిక పరిజ్ఞానం ఎంతో గొప్పది



రామాయంపేట మేజర్ న్యూస్ : విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అందించడం ఎంతో గొప్పదని ప్రముఖ రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజారావు అన్నారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఒకేషనల్ ఎలక్ట్రికల్ విభాగం అధ్యాపకులకు హైదరాబాదులోని సన్నత్ నగర్ లో గల రేడియంట్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని అధ్యాపకులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. తరగతి గదులలో అధ్యాపకులు, విద్యార్థులకు అందిస్తున్న బోధనకంటే ప్రాక్టికల్గా శిక్షణ ఇవ్వడం వల్ల వారికి ఎంతో నైపుణ్యత పెరుగుతుందని చెప్పారు. రేడియంట్ ఇన్నిట్యూట్ లో శిక్షణ పొందడం ఎంతో అదృష్టంగా భావించాలని ఆయన సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతికపరమైన విద్యకు ప్రాధాన్యత ఎంతో ఉందని ఆయన తెలియజేశారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతా స్థాయికి ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యాబోధన అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అనంతరం ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన సీనియర్ లెక్చరర్లు ప్రసాద్ నందూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపరమైన ఎన్నో అంశాలను తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా రేడియంట్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ తమకు ఎన్నో అంశాలను తెలియజేసిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో రేడియంట్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిబ్బంది ప్రదీప్, విజయ్, దినేష్ ,ఒకేషనల్ ఎలక్ట్రికల్ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

# టీఆర్టీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా మహేశ్వర్ ఎన్నిక



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల టీఆర్టీఎఫ్ ప్రధాన కార్యదర్శి గా సిద్దుల మహేశ్వర్ యుపిఎస్ తిప్పనగుల్ల గారిని ఎన్నుకోవడం జరిగిందని టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి ఐలయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండుతో టి జి ఈ జేఏసీ గా ఉద్యోగ, ఉపాధ్యాయ,కర్షక,కార్మిక సంఘాలన్నీ సంయుక్తంగా నిర్వహిస్తున్న పెన్షన్ విద్రోహ దినం(సెప్టెంబర్-1)ని విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు కోరారు. సెప్టెంబర్ 1 2004 నుండి అమలు చేయబడుతున్నటువంటి సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనైనది

అదేవిధంగా ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యుపిఎస్ పెన్షన్ విధానాన్ని టీఆర్పిఎఫ్ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలాగే ఆదివారం మెదక్ పట్టణ కేంద్రంలో జరిగే పెన్షన్ విద్రోహ దినాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ సమావేశంలో జిల్లా అదనపుప్రధాన కార్యదర్శి దేశపతి మోహన్ శర్మ నిజాంపేట్ మండల అధ్యక్షులు నవీన్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దిష్టి బొమ్మల కొల్చారం బస్ స్టాప్



కుల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం లో గల బస్ స్టాప్ దిష్టిబొమ్మల మారింది ఈ బస్ స్టాప్ లోకి బస్సులు ఎప్పుడు వెళ్లావు పేరుకే బస్ స్టాప్ ఈ బిల్డింగ్ మాత్రం పంచాయతీలకు అడ్డగా మారింది పేరుకు మాత్రం మండల కేంద్రం ఈ బస్టాండ్ ని పట్టించుకునే నాధుడే కరువైనారు చాలా రోజుల కింద కట్టిన బస్ స్టాప్ కట్టడమే గాని ఇప్పటివరకు ఒక ప్రయాణికుడు కూడా బస్ స్టాప్ లో కూర్చొని బస్సు ఎక్కింది లేదు ఇప్పుడు ఈ బస్ స్టాప్ శిథిలావసకు చేరింది కొల్చారంలో వివిధ గ్రామాల నుంచి కొల్చారం మండలానికి ప్రజలు వస్తుంటారు పోతుంటారు కొల్చారంలో స్కూల్ కి కాలేజీలకి స్టూడెంట్స్ వస్తారు ఎండాకాలం వర్షాకాలం రోడ్డుపైనే నిలబడి బస్సు గురించి వెయిటింగ్ చేస్తుంటారు వర్షం పడ్డ తడుస్తూనే నిలబడిపోతారు పక్కనే ఉన్న కౌడిపల్లి బస్ స్టాప్ లోకి బస్సులు వెళ్తాయి కొల్చారంలో మాత్రం బస్ స్టాప్ ఉంది కానీ బస్సులు మాత్రం వెళ్లే ప్రసక్తే లేదు కొల్చారం మెదక్ కి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మొదటి మండల కేంద్రమైన బస్ స్టాప్ ఈ బస్ స్టాప్ మాత్రం అలంకార ప్రాయంగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ అధికారులు కొల్చారం బస్ స్టాప్ పట్ల తగు చర్యలు తీసుకోవాలి .ఈ మధ్యనే మెదక్ టూ హైదరాబాద్ వెళ్లే రోడ్డు మార్గం పెద్దగా విశాలంగా చేయడం జరిగింది. దీంతో ఏడుపాయల మెదక్ లో గల చర్చికి చాలా వాహనాలు వస్తుంటాయి కొల్చారంలో ప్రయాణికులు రోడ్డుపైనే వెయిటింగ్ లో ఉంటారు రోడ్డుపై ఏడుపాయల మరియు మెదక్ చర్చికి వెళ్లే ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా మారింది ఈ పరిస్థితి గమనించి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి .కొల్చారం బస్ స్టాప్ లోకి బస్సులు వెళ్లే ప్రయత్నం చేపట్టాలి.

# అప్రమత్తంగా ఉంటే వ్యాధులు దరి చేరవు

**మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి**

జిన్నారం మేజర్ న్యూస్:అప్రమత్తంగా ఉంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారంలోని మోడల్ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ముగింపు సభలో చైర్పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వర్షాకాలంలో పొంచి ఉన్న వ్యాధులతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల్లో చెత్తాచెదారం వరద నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే డెంగీ మలేరియా టైఫాయిడ్ ఫైలేరియా వంటి వ్యాధులు తరిమికొట్టే అవకాశం ఉందన్నారు. వైద్యులు సూచించే ముఖ్యమైన సూచనలు సలహాలను విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫ్ల కార్డులతో సీజనల్ వ్యాధుల నివారణ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్



నిర్మలారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, వైద్య బృందం, ఫన్ని, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెక్స్ వర్కర్ హక్కుల గూర్చి అనే అంశంపై జిల్లా స్థాయి న్యాయ సమావేశం





సంగారెడ్డి మేజర్ న్యూస్ బీ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,సంగారెడ్డి జి.భవానీ చంద్ర ఆదేశాలతో, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఇంచార్జి కార్యదర్శి న్యాయమూర్తి .రాధా కృష్ణ చౌహాన్ నేతృత్వంలో శనివారం నాడు సంగారెడ్డిలోని శివ బాంక్వెట్ హాల్‌లో "సెక్స్ వర్కర్ హక్కుల గూర్చి" అనే అంశంపై జిల్లా స్థాయి న్యాయ సమావేశాన్ని సంగ్రామ్ సంస్థ నిర్వహించింది. ట్రాన్స్, హిజ్రా మహిళా సెక్స్ వర్కర్ల కోసం పనిచేస్తున్న ప్రేమ జ్యోతి ఫౌండేషన్ ఈ సమావేశాన్ని సులభతరం చేసింది. న్యాయమూర్తి రాధా కృష్ణ చౌహాన్, "బుద్ధదేవ్ కర్మస్కర్ వర్సెస్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి " తీర్పు యొక్క ప్రాముఖ్యత మరియు సెక్స్ వర్క్‌లో వ్యక్తుల సంక్షేమం మరియు భద్రత కోసం భారత ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కమిటీ సిఫార్సుల గురించి వివరించారు. శాంతిభద్రతల విధివిధానాలలో విద్య యొక్క ప్రాముఖ్యత గురించి కూడా ఆయన వివరించారు. సెక్స్ వర్కర్ల ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా శాంతియుత సమాజాన్ని నిర్మించేందుకు న్యాయవాదులు, పోలీసులు మరియు సంఘ నాయకులు సహాయం చేయవచ్చు ఆశాబావం వ్యక్తం చేశారు.సంగారెడ్డి అదనపు పోలీసు సూపరింటెండెంట్ .సంజీవరావు మాట్లాడుతూ వైశ్య వృత్తి యుగయుగాలుగా కొనసాగుతోందన్నారు.ఈ వృత్తిలో ఉన్న ట్రాన్స్ హిజ్రా మహిళలు నెమ్మదిగా ఇతర జీవనోపాధి మారడానికి సహకరిస్తామని , సుప్రీం కోర్టు ఆదేశాలను పాటిస్తామని వివరించారు.లలిత కుమారి ,జిల్లా మహిళా శిశు శాఖ అధికారి,సంగారెడ్డి జిల్లా, ట్రాన్స్/హిజ్రాల సంక్షేమం కోసం తాము తగినంత కృషి చేస్తున్నామని తెలిపారు.ట్రాన్స్, హిజ్రా, సెక్స్ వర్కర్స్ హక్కుల కార్యకర్త రచన ముద్రబోయిన ,సెక్స్ వర్కర్లు వయోజన మహిళలు, ట్రాన్స్ మరియు డబ్బు కోసం లైంగిక సేవలను అందించే పురుషులు అని వివరించారు. అయినప్పటికీ, వారి పని కళంకం, అక్రమ రవాణాతో ముడిపడి ఉంది మరియు అనైతికంగా పరిగణించబడుతుంది. ఈ కళంకం సెక్స్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యాత్మక పరిస్థితులకు దారితీసింది, అరెస్టు చేయడం లేదా బలవంతంగా రక్షించడం మరియు రెస్క్యూ హోమ్‌లలో నిర్బంధించబడడం, బహిష్కరించబడిన ఆమె తెలంగాణలో సెక్స్ వర్కర్స్ ఉద్యమం యొక్క ప్రయాణాన్ని మరియు ఎల్జిబిట్యో ట్రాన్స్ ఉద్యమంతో పాటు వారు ఎలా పొందేందుకు ప్రయత్నించారో కూడా జోడించారు. ఈ సంవత్సరాల్లో సెక్స్ వర్క్ ఒక వృత్తి స్థాయికి చేరుకుంది.ప్రేమ జ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అవంతిక తంగెళ్ల మాట్లాడుతూ, నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ సెక్స్ వర్కర్స్‌తో తన మెంటర్‌షిప్ సమయంలో తాను చాలా నేర్చుకున్నానని, అలాగే ఒక సెక్స్ వర్కర్ నుండి సంగ్రామ్ సంస్థ వ్యవస్థాపకురాలు కావడానికి తాను నాయకత్వం వహించి, ఇతర జీవనోపాధి శిక్షణల కోసం పనిచేస్తున్నానని వివరించింది. ఈ సమావేశంలో పోలీసు అధికారులు , విద్యాశాఖ, డి ఎం హెచ్ ఓ , పౌరసరఫరాల అధికారులు, సఖి సెంటర్ కౌన్సెలర్,70 మందికి పైగా ట్రాన్స్‌జెండర్ హిజ్రా ఎమ్మెస్ ఎం వ్యక్తులు హాజరయ్యారు.

# యెల్లో అలర్ట్ నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : రానున్న 48 గంటలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08455 276155 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనట్లు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు.

# అక్రమంగా వేసిన రోడ్డును ట్రెంచ్ కొట్టిన హుడా అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని హుడా స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా సర్వీస్ రోడ్డు అనుకొని ఏర్పాటుచేసిన రోడ్డు మార్గాన్ని హుడా అధికారులు జెసిబి సాయంతో ట్రెంచ్ కొట్టారు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా సర్వేనెంబర్ 44 లో మైత్రి కన్స్ట్రక్షన్స్ లోపల జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులకు విరుద్ధంగా వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చురుగ్గా సాగుతున్న రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి : వ్యవసాయ డివిజన్ జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంఘం న్యాల్కల్ మండలాలలో గత నాలుగు రోజులుగా రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ 2 లక్షల లోపు ఉన్న రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయా మండలాల వ్యవసాయ అధికారులు వారికి కేటాయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు వెళ్లి రైతుల నుంచి సంబంధిత పత్రాలను తీసుకొని కుటుంబ సభ్యుల ఫోటోలను అంతర్జాలంలో పొందుపరుస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 5604 కుటుంబాలలో 800 కుటుంబాలకు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ చేశామని తెలిపారు. కోహిర్ మండల పరిధిలోని మనియార్ పల్లి, బిలాల్ పూర్ మరియు సజ్జాపూర్ గ్రామాలలో వ్యవసాయ సంచాలకులు భిక్షపతి తనిఖీ చేసి కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు రెండు గ్రామాలను ఎంపిక చేసుకుని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రైతు సోదరులందరూ కూడా తమ సిబ్బందికి సహకరించి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం గ్రామానికి రాలేకపోయిన రైతులు తర్వాత రోజు వేరే గ్రామంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవచని తెలిపారు. అలాగే 2 లక్షల పైబడిన మొత్తాన్ని ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ చేసిన తర్వాత నగదును బ్యాంకులలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, రెట్కతులు తదితరులు పాల్గొన్నారు .

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు వహించాలని ప్రజలకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యం ఏసయ్య తెలిపారు పలు గ్రామాలలో ఉన్న పాత ఇల్లు గుడిసెలు శిథిలావస్థలో నివాసంలో ఉన్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్త వహించాలన్నారు వాగులు వంకలు తీర గ్రామాల్లో చెరువులు అలుగులు ప్రవాహం ఎక్కువ ఉన్నాయి వాటి వద్దకు చిన్న పిల్లలను వెళ్లకుండా తమ తల్లిదండ్రులు జాగ్రత్తలు చూడాలని సూచించారు అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని శనివారం నాడు తెలిపారు గత రెండు రోజులపాటు భారీగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రజలు అత్య అవసరమైతెనే ప్రయాణం చేయాలని సూచించారు ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు

# చూపు మందగించిన వృద్ధులకు కంటి పరీక్షలు, శస్త్ర చికిత్స

## ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో ఆర్కే ఫౌండేషన్ ఆర్ వి ఎం ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో పలువురు చూపు మందగించిన వృద్ధులను ఆసుపత్రి వాహనంలో తీసుకెళ్లారని ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ తెలిపారు. వారికి కంటి పరీక్షలు నిర్వహించారని, మరుసటి రోజు ఉదయం శస్త్ర చికిత్స చేస్తారని దండే రమాకాంత్ పేర్కొన్నారు. ఆర్కే ఫౌండేషన్ ద్వారా రోగులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. శాస్త్ర చికిత్స అనంతరం కళ్లద్దాలు మందులు ఆర్వీఎం ఆసుపత్రి సౌజన్యంతో అందించడం జరుగుతుందన్నారు.రోగులకు వైద్య సేవలను అందించేందుకు కృషిచేసిన ఫౌండేషన్ సభ్యులు యువకులకు చైర్మన్ దండే రమాకాంత్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ముందుంటుంది : డా.ఎస్. మల్లారెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ముందుంటుందని, అందుకే ప్రజలు ముడోసారి మోదీని ప్రధానిని చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి అన్నారు. శనివారం ప్రగతినగర్ పార్టీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు వర్క్ షాప్ లో డా.ఎస్. మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీ నుండి ప్రారంభం అయ్యే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ అని, రాబోయే కాలంలో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ డా. ఎం ఆర్ ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్ గౌడ్, మైలారం అశోక్, ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, కార్యదర్శులు మంజు, కార్యవర్గ సభ్యులు రాహుల్, కార్తీక్, యువమోర్చా ఉపాధ్యక్షులు అర్జున్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నవ్య, ప్రధాన కార్యదర్శి సీత, స్థానిక నాయకులు రవీంద్ర, వేణుమాధవ్, రామ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజాఆలీని ఘనంగా సన్మానించిన ఉద్యోగులు

### జిహెచ్ఎంసి సిపిఆర్ఓకు రిటైర్మెంట్ శుభాకాంక్షలు తెలిపిన మీడియా మిత్రులు ఉద్యోగులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పదవీ విరమణ పొందిన సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా అలీ ని శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో శనివారం సిబ్బంది, మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ అయిన మహమ్మద్ ముర్తుజా అలీ 06.09.2021 సంవత్సరంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిఆర్ఓ గా విధులలో చేరారు. వారు అప్పటి నుండి పదవీ విరమణ నాటి వరకు తమ విధుల పట్ల అంకిత భావంతో సేవలు అందించారు. అన్ని వేళల అందుబాటులో ఉండి అటు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు, మీడియా కు వారధిగా ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో తనకు తానే సాటిగా నిరూపించుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో, మీడియా ప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సిపిఆర్ఓ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా



ప్రతినిధులు, పి.ఆర్.ఓ విజయలక్ష్మి, ఏ.ఎం.సి శారద, సూపరింటెండెంట్ లు శైలజ, పద్మ, సక్కుబాయి, సీనియర్ అసిస్టెంట్ లు మహమ్మద్ మోసిన్, రోహిత్, ఫోటోగ్రాఫర్ రమేష్, ఎం.సి.ఓ అబ్దుల్ సత్తార్, కంప్యూటర్ ఆపరేటర్లు ఆనంద్, శ్రీను, ఆఫీస్ సబార్డినేట్ లు అంజయ్య, మహేందర్, ఉమ, రమేష్, తౌఫిక్, అస్రఫ్, యాదగిరి, నరేందర్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, ఠాకూర్, డ్రైవర్ సలాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కమిసనర్ తాజ్ మోహన్‌రెడ్డి సేవలు ఆదర్శనీయం


### మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్






జవహర్ నగర్, మేజర్ న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌గా సుధీర్ఘకాలం పాటు అంకితభావం, నిబద్ధతతో ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి అందించిన సేవలను నేటి తరం అధికారులు, సిబ్బంది స్పూర్తిగా తీసుకోవాలని మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కార్పోరేషన్‌లో కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి పదవీ విరమణను పురస్కరించుకుని శనివారం కార్పోరేషన్ కార్యలయంలో మేయర్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పూల బోకేలు అందించి గజమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలతో నిత్యం మమేకమై పని చేసి కార్పోరేషన్ అభివృద్ధికి కృషి చేసిన అధికారులను ప్రజలెప్పుడు మరువరని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటంలో అధికారులు ఎంతో నిబద్ధతతో కూడిన సేవలను అందించినప్పుడే ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈసందర్భంగా తాజ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌తో ఉన్న అనుబంధాన్ని ఎప్పుడు మర్చిపోనన్నారు. జవహర్‌నగర్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పటికి ఉంటుందన్నారు. అనంతరం తాజ్‌మోహన్‌రెడ్డిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, కోఆపసన్ సభ్యులు, మెనేజర్ నాగేష్, రెవెన్యూ అధికారి గొర్లిల్ల ప్రభాకర్, బిల్ కలెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో రెండోరోజూ కూల్చివేతలు..!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ మణెమ్మ కాలనీలో రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆక్రమణను(1-9-18 సర్వేనెంబర్) రెండోరోజూ శనివారం జీహెచ్ఎంసీ అధికారులు ఆధ్వర్యంలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి.రాంగనగర్ చౌరస్తాకు దగ్గరలోగల కల్లుకాంపౌండ్‌ను(వైష్టవి రెస్టారెంట్ అండ్ బార్‌కు సమీపంలో), దాని వెనుక ఉన్న ఇంటిని హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ బృందాలు,పోలీసులు, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సిబ్బంది పర్యవేక్షణలో శుక్రవారం కూల్చివేసారు. ఉదయం ప్రారంభమైన ఈ కూల్చివేతలు సాయంత్రం 5గం.లవరకు కొనసాగాయి. కల్లుకాంపౌండ్‌ను, దానికి సంబంధించిన ఇంటిని మణెమ్మ బస్తీ రోడ్డుపై నిర్మించారని బస్తీవాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసిన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంలోనూ, గత కొన్నిసంవత్సరాలుగా బస్తీవాసులకు, కల్లుకాంపౌండ్ నిర్వాహకులకు మధ్య వివాదాలు ఉన్నట్లు తెలుస్తుంది. బస్తీ నుండి 'ఎల్ 'షేప్‌లో మెయిన్‌రోడ్డుకు గతంలో రోడ్డు వుండేదని, దానిపై నిర్మాణాలు ఉన్నాయని బస్తీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు ఈ కూల్చివేతలు చేసిన్నట్లు తెలుస్తుంది. ఆక్రమణదారులు ముందుగా గేదలను కట్టి, కల్లు కాంపౌండ్, ఆ తరువాత బార్‌ను కట్టి రోడ్డును ఆక్రమణకు గురిచేసారని బస్తీవాసులు ఫిర్యాదు చేసిన్నట్లు తెలుస్తుంది. కల్లుకాంపౌండ్ యాజమాన్యం మాత్రం తమకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఇలా కూల్చివేతలు చేయడం పై ఆగ్రహం , ఆవేదన వ్యక్తం చేసారు.స్థానికి వివిధ పార్టీల నేతలు ఎవ్వరూ ఈ సంఘటనపై స్పందించేందుకు ముందుకు రాకపోవడం గమనార్హం. ఎన్నో ఏళ్ళుగా ఉన్న బస్తీవాసుల సమస్య నేటికి పరిష్కారం అయిందని పలువురు బస్తీవాసులు పేర్కొనడం జరిగింది. మొత్తంపై ఈ కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు ఒక వైపు మరో వైపు నిర్లిప్తత , ఉదాసీనత కన్పించింది!ఇది సీఎం నేతృత్వంలో నడుస్తున్న హైడ్రా వ్యవహారాలు కాంగ్రెస్‌కు లాభమా? నష్టమా? -అనే చర్చ స్థానిక ప్రజల్లో కన్పించింది!

## రాబోవు రెండు రోజుల భారీ వర్షాలవల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు రెండు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ ఏలర్ట్‌ను ప్రకటించిన నేపథ్యంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెక్రెటరియేట్‌నుంచి వివిధ శాఖల ఉన్నత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి భారీ వర్షాల నేపథ్యంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్‌తోకల్సి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని,ప్రాణ,ఆస్తి నష్టం కలుగకుండా అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆమె సూచించారు. టెలి కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏవిధమైన ప్రాణ,ఆస్తి నష్టం జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సెలవును ప్రకటించడం జరిగిందని, జిల్లాలో 59 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగా తరలించాలని, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్,విద్యుత్,ఆర్. అండ్ బి. శాఖలతోపాటు బల్దియా అధికారులుకూడా నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే హైదరాబాద్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ నెం.040-23202813/9063423979 అనే నెంబర్‌తోపాటు హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో 7416818610/9985117660,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో ఫోన్ 8019747481అనే నెంబర్‌కు ఫోన్‌చేసి,సమస్యలు,ఇబ్బందులను తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్,ఆర్డీవోలు జ్యోతి,దశరథ్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం





జీడిమెట్ల మేజర్ న్యూస్ : జన విజ్ఞాన వేదికకు సంబంధించిన ప్రతినిధులు శనివారం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐదవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అలాగే సూరారం డివిజన్ కు చెందిన నాయకులు స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.


## ఆగం మల్లమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శనివారం కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ మాతృమూర్తి స్వర్గీయ ఆగం మల్లమ్మ పెద్ద కర్మ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి హాజరై నివాళు లర్పించారు. అనంతరం ఆగం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, గ్రామ పెద్దలు లీడర్ నరసింహ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, రమేష్ యాదవ్, బాచుపల్లి గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# డబ్బులు వసూలు చేసే చరిత్ర నాది కాదు వసూలు చేసినట్టు రుజువులు చూపించండి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి,మేజర్ న్యూస్ : "ప్రజలారా బఫర్ జోన్ లో ఇండ్లు కట్టి పట్టాలు చేసి అమ్మి డబ్బులు తీసుకుని మోసం చేసిన నాయకుల ఇళ్లకు వెళ్లి పోరాటం చేద్దాం – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు నిన్న హైడ్రా కమీషనర్ కి వినతి పత్రాలు ఇచ్చి ఫోటోలు దిగి వాళ్ళందరూ ప్రజల దగ్గరికి వచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం ఎమ్మెల్యే గారికి సవాలు చేస్తూ.. నేను చాలా స్పష్టంగా అనేక వీడియోలలో కమిషనర్ గారితో సహా గాంధీ భవన్ ప్రెస్ తో సహా ఈరోజు కూడా మీకు స్పష్టత ఇస్తున్నాను, నేను గత ఎనిమిది సంవత్సరాల నుంచి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని రోడ్ల మీద పోరాటం చేశాను, అనేక సమస్యల మీద పోరాటం చేశాను. ఎమ్మెల్యే గారు ఆరోపణ చేసినట్టుగా డబ్బులు వసూలు చేసే చరిత్ర నాకు లేదు, అలా డబ్బులు వసూలు చేసే చరిత్ర మీ షాడో లకి మీ అనుచరులకు మీ వాళ్లకే ఉంది. ఇది మీకు ఛాలెంజ్ దీనికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. విజయరామ రావు, జయప్రకాశ్ నారాయణ్ గారి కాలంలోని చెరువుల మ్యాప్ లను, మాధవరం కృష్ణ రావు ఎమ్మెల్యే అయినాక ఈ పది సంవత్సరాల కాలంలో ఇప్పటి చెరువుల మ్యాప్ లు తీసుకుంటే ఎన్ని చెరువులు నాళాలు ఆక్రమణలకు గురయ్యాయో తెలుస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్యే గారు మీకు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ తరుపు నుండి డబ్బులు వసూలు చేసిన వారిని చూపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వాళ్ళని పార్టీ నుండి సస్పెండ్ చేపిస్తానని అన్నారు. ప్రజలారా మీ దగ్గర ఎవరైనా నోటీసులు చూపించి డబ్బులు వసూలు చేస్తే వాళ్ళ మీద పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వండని అన్నారు. ఎమ్మెల్యే గారు ఆరోపణలు చేసిన విధంగా మా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎవరైనా వసూలు చేసి ఉంటే మీకు చేతనైతే మీకు దమ్ముంటే మీరు మాట్లాడింది నిజమైతే ఆధారాలతో నిరూపించి ఈ కూకట్ పల్లి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు పేద ప్రజల జోలికి వస్తే కబడ్దార్ అంటున్నారు. పది సంవత్సరాల నుంచి మాధవరం కృష్ణ రావు ఎమ్మెల్యే అయినాక బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక మైసమ్మ చెరువు మరియు రంగనాయకి చెరువు సుందరీకరణ పేరుతో పెద్ద పెద్ద బడా బిల్డర్లకు అప్పచెప్పి అనేక మంది ప్రజా ప్రతినిధులు అందులో భాగస్వాములుగా ఉండి బఫర్ జోన్ లో ఇండ్లు కట్టి పట్టాలు చేసి అమ్మి సొమ్ము చేసుకుని ఈరోజు పేద ప్రజలకి అన్యాయం జరిగితే ఊరుకోము అంటున్నారు. కాబట్టి ప్రజలారా మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్న నాయకుల్ని గతంలో మీకు అమ్మి మీ దగ్గర డబ్బులు తీసుకున్న నాయకుల ఇళ్లకు వెళదాం అవసరమైతే మేము వస్తాం మిమ్మల్ని మోసం చేసింది వాళ్ళు కాంగ్రెస్ పార్టీ కాదు. మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు.

# రీ బిగ్ గ్రీన్ గణేశ వేడుకలు ప్రారంభించిన రీ-సస్టైనబిలిటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: అవార్డు గెలుచుకున్న గ్రీన్ గణేశ కార్యక్రమం యొక్క 17వ ఎడిషన్ చరీ బిగ్ గ్రీన్ గణేశ కోసం 92.7 బిగ్ ఎఫ్ఎం తో తమ భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నామని రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ (ఆర్ఈఎస్ఎల్) వెల్లడించింది. వృత్తాకార ఆర్థిక వ్యవస్థలో అంతర్జాతీయంగా అగ్రగామిగా, రీ సస్టైనబిలిటీ ఈ కార్యక్రమాన్ని మిషన్ లైఫ్ ప్రోగ్రాం కు అనుగుణంగా తీర్చిదిద్దింది. తద్వారా, ప్రపంచ వాతావరణ ప్రయత్నాలలో వ్యక్తిగత చర్యలు మరియు స్థానిక సంస్కృతుల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమం, కమ్యూనిటీలను నిమగ్నం చేస్తుంది, వినూత్న కార్యకలాపాల శ్రేణి ద్వారా పర్యావరణ అనుకూల అభ్యాసాలను ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 15,000 కు పైగా పర్యావరణ అనుకూలమైన విత్తన గణేశ విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది, ఈ విగ్రహాలలో విత్తనాలు, ఎరువును పొందుపరిచారు. ఈ విగ్రహాలు , నిమజ్జన ఆచారాన్ని ఇంట్లో నిర్వహించడానికి భక్తులను అనుమతిస్తాయి. విగ్రహాన్ని పూల కుండిలో నిమజ్జనం చేయటం వల్ల విగ్రహం లోని విత్తనాలు మొక్కలుగా ఎదుగుతాయి. అవి కొత్త జీవితం యొక్క పుట్టుకకు ప్రతీకగా నిలుస్తాయి. శ్రోతలు ప్లాస్టిక్ బాటిళ్లను విరాళంగా అందించేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) వద్ద ప్రత్యేక కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తారు. ఈ సీసాలు సృజనాత్మకంగా పూజా మండప అలంకరణలలో చేర్చబడతాయి, వాటిని అద్భుతమైన కళాఖండాలుగా మారుస్తాయి మరియు "ప్లాస్టిక్ కే విఘ్నహర్తా" (ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా సంరక్షకులు) ఆలోచనను ప్రచారం చేస్తాయి. ఈ సేకరించిన సీసాలు తరువాత రీసైకిల్ చేయబడతాయి లేదా అదే కమ్యూనిటీ లో ఒక బెంచ్‌గా పునర్నిర్మించబడతాయి, తద్వారా ఆచరణాత్మక మరియు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రదర్శిస్తాయి. గణేశోత్సవం జరిగినన్ని రోజులూ వాలంటీర్లు గణపతి మండపాల వద్ద పరిశుభ్రత మరియు పర్యావరణ అనుకూల పద్ధతులను నిర్వహించటం ద్వారా మద్దతు ఇస్తారు. బిగ్ ఎఫ్ఎం ఆర్ జెలు ఈ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటారు, పర్యావరణ అనుకూల జీవనాన్ని మరింతగా ప్రోత్సహించడానికి కమ్యూనిటీ సభ్యులతో అర్థవంతమైన సంభాషణలలో పాల్గొంటారు. రీ సస్టైనబిలిటీ యొక్క సీఈఓ మసూద్ మల్లిక్ మాట్లాడుతూ "దేశం అంతటా అపారమైన ఆనందం మరియు వేడుకల సమయంగా గణేష్ చతుర్థి నిలుస్తుంది. ఈ సంవత్సరం, మా ప్రతిష్టాత్మక కార్యక్రమం , భవిష్యత్తు తరాలకు ప్రకృతిని సంరక్షించే దిశగా బాధ్యత తీసుకోవాల్సిన సందేశాన్ని ముందుకు తీసుకువెళ్తుంది, ఇది మా ' మిషన్ లైఫ్' సూత్రాలకు పూర్తి అనుగుణంగా ఉంటుంది. కొత్త మొక్కల ఎదుగుదలకు తోడ్పడే గణేశ విగ్రహాలను అందించడం మరియు కాగితం , ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం ద్వారా, పరిశుభ్రమైన, హరిత భారతావనిని సృష్టించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము . బిగ్ గ్రీన్ గణేశ కార్యక్రమం, వేడుకల సమయంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి రీ సస్టైనబిలిటీ యొక్క అంకితభావం తో చేస్తున్న ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తుంది .

# ఈస్ట్ మారుతీనగర్‌లో కార్పొరేటర్ పర్యటన



మౌలాలి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారుతీనగర్ లో శనివారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, అధికారులతో కలిసి పర్యటించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్య లను ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. వర్షం వచ్చిన ప్రతిసారి తమ ఇళ్ళ ముంగిట వరద, డ్రైనేజీ నీరు చేరుతుందని తాము తీవ్ర ఇబ్బందులను పడుతున్నామని కాలనీ వాసులు కార్పొరేటర్ తో మొరపెట్టుకున్నారు. ఈ సమస్య పరిష్కా రానికి తమ కాలనీలో వెంటనే ఆర్ సీసీ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనికి సానుకూలం గా స్పందించిన కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ మాట్లాడుతూ..కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధురిమ, జలమండలి ఏఈ ఉదయ్, వర్క్ ఇన్స్పెక్టర్లు నరేందర్, మహేందర్, సంజయ్, ఈస్ట్ మారుతీనగర్ కాలనీ ప్రెసిడెంట్ కుమార్, మాధవాచారి, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మౌలాలి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు సహకరించా లని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు శనివారం ఆమె, జలమండలి సైనిక్ పురి కార్యాలయం జనరల్ మేనేజర్ వి.అశోక్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సుమారు ఒక ఏడాది నుండి భూగర్భ డ్రైనేజీ ప్రపోజల్స్ పెండింగ్ లో ఉన్నాయని, దీంతో అనేక కాలనీలలో డ్రైనేజీ లు పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. గతంలో ఇదే సమస్యపై మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందచేసినా స్పందన లేదన్నారు. మీరైనా చొరవ తీసుకుని యుజీడీ సమస్యను పరిష్కారించాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు.

# మణిపూర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి

### కుకి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మణిపూర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తే రెండు తెగలు శాంతించేటువంటి అవకాశం ఉంటుందని కుకీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ నేతలు వెల్లడించారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు లెట్కోలం సుజాతక్, ఫ్రాన్సిస్ హాయోకిప్, టోంగ్ మిన్ తాంగ్, డౌన్జెల్ గ్రేసి ,కోర్గు సాయి, జై సి చాంగ్గీలు మాట్లాడారు. కుకి,మైతి తెగలు గత ఆరు నెలలుగా విడిపోయి దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి బిరెన్ సింగ్, హోంమంత్రి అమిత్షాల మధ్య జరిగిన సంభాషణ వీడియోల లీకేజీ తో ఘర్షణలు మరింత తీవ్ర స్థాయికి చేరినట్లు చెప్పారు. ఘర్షణలు తొలగి శాంతియుత వాతావరణం ఏర్పడాలంటే కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చూపాలని కోరారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్మీ క్యాంపులు, నిషేధిత ప్రాంతాలు ఎల్లకాలము నిలబడవని విజ్ఞప్తి చేశారు. కనుక ఈ రెండు తెగలను సోదర భావంతో మెలిగేలా కేంద్ర ప్రభుత్వము చూడాలని అన్నారు. తక్షణమే మణిపూర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి, పాలన విభాగాలను సైతం వేరువేరుగా చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా, భాషాపరంగా తాము ఒక్కటే అయినా తమ మధ్య ఏర్పడిన అంతరాలు తమను విడదీస్తున్నాయని చెప్పారు. కనుక వెంటనే తమ విన్నపాన్ని కేంద్రం అంగీకరించి కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి సామరస్య వాతావరణానికి సహకరించాలని వారు కోరారు.

# స్త్రీకి తన జీవితంలో మొదటి అనుభూతి చెందేది గర్భం దాల్చడం : డా లావణ్య

- ఐటీ కారిడార్లలోని మహిళలకు ఆలస్య గర్భం,
- హై-రిస్క్ప్రెగ్నన్సీ లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించిన మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : స్త్రీ తన జీవితంలో మొదటి అనుభూతి చెందే అతి ముఖ్యమైన వాటిలో గర్భం దాల్చడం ఒకటి అని డా. లావణ్య ఎన్జెపి సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ (సిఐడి– తెలంగాణ) అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ మాదాపూర్ లో,ఐటి కారిడార్లలోని మహిళలకు ఆలస్యంగా గర్భం దాల్చడంతో హై రిస్క్ ప్రెగ్నెన్సీ లపై అవగాన కార్యక్రమాన్ని మెడికవర్ ఉమెన్ ,చైల్డ్ హాస్పిటల్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. లావణ్య ఎన్జెపి సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ సిఐడి– తెలంగాణ, విశిష్ట అతిథులు గా ఆంచల్ బన్సల్ విద్యావేత్త,మహిళా సాధికారత ,బాలల హక్కులు, వ్యాపారవేత్త, కంటెంట్ క్రియేటర్, లావణ్య వల్లూరి అసోసియేట్ డైరెక్టర్ ఎచ్ ఆర్ ,టీఏఓ డిజిటల్ సొల్యూషన్స్ పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు మాతృదేవోభవ ప్రత్యేక డెలివరీ ప్యాకేజీని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.లావణ్య సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ (సిఐడి)తెలంగాణ మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులను అభినందించారు.

# భారి వర్ష సూచన నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**9391942254 కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు మండల స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లో లెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులుదాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు బయటకు వదల కుండా ఇంటిపట్టునే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్ళొద్దని అన్నారు. జిల్లాలో మండలాలు లోతట్టు ప్రాంతాల్లో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిధిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు.జిల్లా, మండల స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లా స్థాయిలో 9391942254 24 గంటలు పనిచేయు విధముగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేత




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు ఐటిఐ - జేఈఈ/నీట్, ఒలింపిడ్ - ఎగ్జామ్ - ఆగస్టు-24 లో ఫస్ట్ అండ్ సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బిఐ సదాశివపేట బ్రాంచ్ మేనేజర్ కె నాగేందర్ విచ్చేసి ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నేటి సమాజంలో బ్యాంకింగ్ యొక్క పాత్ర, విద్యార్థులకు సంబంధించిన సేవింగ్ అకౌంట్స్ గురించి వివరించారు, మరియు ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు నీలకంఠం మరియు అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత రెడ్డి, స్కూల్ టీచర్లు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# జవాబుదారీగా పని చేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందుతారు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ జవాబుదారీగా పని చేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందుతారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అన్ని శాఖల అధికారులుజిఎం ఇండస్ట్రీస్ కృష్ణమూర్తి ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమం హాజరయ్యారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ముఖ్య అతిథిలుగా విచ్చేసి జిఎం ఇండస్ట్రీస్ దంపతులకు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధుల పట్ల నిబద్ధత, అంకిత భావం కలిగిన వ్యక్తి జిఎం ఇండస్ట్రీస్ కృష్ణమూర్తి అని తెలిపారు. మెదక్ జిల్లాలో ఐదు సంవత్సరాలుగా ఉద్యోగ జీవితం ప్రారంభించి తాను చేపట్టిన పదవికి వన్నె తెచ్చారని అన్నారు. . జిల్లా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అవిరలమైన సేవలు అందించారని కొనియాడారు. అనంతరం జిల్లా నుండి బదిలీపై వెళ్లిన అధికారులు హెల్త్ సూపర్డెంట్ చంద్రశేఖర్, డిఎఫ్ఓ రవి ప్రకాష్, హార్టికల్చర్ నరసయ్య, డీఎస్ఓ బ్రహ్మ రావు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వం డ్రైవ్ కార్యక్రమం ప్రారంభం







సంగారెడ్డి మేజర్ న్యూస్ : కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామం లో నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు వైద్యనాథ్ మాట్లాడుతూ ప్రతి బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వ నమోదు నిర్వహించాలని సూచించడం జరిగింది. అదేవిధంగా నమో యాప్ ద్వారా సభ్యత్వ నమోదు నంబర్ 88 00 00 2024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి తద్వారా సభ్యత్వ నమోదు ఎలా చేయాలో చెప్పడం జరిగింది. మండల అధ్యక్షులు వైద్యనాథ్, మరియు ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు, ఉపాధ్యక్షులు నరేష్, కార్యదర్శి విజేందర్, కోశాధికారి చంద్రశేఖర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగరాజ్, సీనియర్ నాయకులు నర్సింలు, గోపాల్, మోహన్, కృష్ణ, మోనిష్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బొల్లారంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్ష సూచన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో డిఆర్ఎఫ్ టీం తో పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తిన 7416386664 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ప్రజలను కోరారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని ప్రజలు అత్యవసర పరిస్థితిని బట్టి సేవలను

# వర్షాల నేపథ్యంలో మండల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి

**-తహసిల్దార్ బాల లక్ష్మి**

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: ఇటీవల శనివారం తేది: 31.08.2024 నుండి 02.09.2024 సోమవారం వరకు భారి వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగోడు తహసిల్దార్ బాల లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా అవాంచనీయ సంఘటనలు కలిగినచో ఈ క్రింద తెల్పబడిన తహశీల్దారు కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లలకు 9491267105,9963070769 ఫోన్ చేసి వివరాలు తెలపి సంప్రదించాలని తహసిల్దార్ పేర్కొన్నారు.